# పొడుపు కథలు



తెలుగు తల్లి (ఊహా చిత్రం)
చిత్రకారుడు : శ్రీ కొండపల్లి శేషగిరిరావు

సంపాదకుడు
డాక్టరు వెలగా వెంకటప్పయ్య

బాలలలో, యువతలో ఆలోచనా శక్తిని, ఉత్సాహాన్ని పెంచే నాలుగు వేల పొడుపు కథలు : విడుపులు.

పాత బంగారం 2

# పొడుపు కథలు

సంపాదకుడు

**డాక్టరు వెలగా వెంకటప్పయ్య** పిహెచ్.డి

ప్రచురణ

**నవరత్న బుక్ హౌస్**

అరండల్ పేట, విజయవాడ 520 002

వెల రూ. 400/-

టైప్ సెట్టింగ్
కీర్తి గ్రాఫిక్స్, తెనాలి

ముద్రణ

# విషయసూచిక


1 పొడుపు కథల పరిచయం 5

2 పొడుపు కథలలో జానపద కథలు – గాథలు
– కసిరెడ్డి వెంకటరెడ్డి 19

3 రాయలసీమ మారుకతలు
– తంగిరాల వెంకట సుబ్బారావు 34

4 **పొడుపు కథలు - విడుపులు** 61

5 మరికొన్ని పొడుపు కథలు – విడుపులు 289

6 యక్షప్రశ్నలు – సమాధానాలు 315

7 గేయాలలో పొడుపు కథలు 320

8 పద్యాలలో పొడుపు కథలు 336

9 సినిమా పాటలలో పొడుపు కథలు 385

10 తెలుగు న్యాయాలు 461

11 చమత్కార చంద్రిక 498

12 పొడుపు కథాసాహితి 504

13 A Few Riddles in English 510


## పర్యాయ పదాలు

అడ్డుక(త)థలు, ఎదురుకతలు, ఒడ్డుకతలు, కథకట్టు పద్యాలు, చిక్కుముళ్ళు, చిట్కాలు, చిటుకలు, చిటుకులు, పొడుపు కథలు, మారుతట్లు, యక్షప్రశ్నలు, విడుపు కథలు, శాత్రాలు, శాస్త్రాలు, సమచ్చులు, సమస్యలు.

# పొడుపు కథల పరిచయం

తెలుగు సాహిత్యంలో పొడుపు కథలకు ఒక విశిష్టమైన స్థానం ఉంది. కథలు చెప్పవచ్చు, వినవచ్చు, వినిపించ వచ్చు. కథలోని అన్ని సొంపులూ, మెలకువలూ వినేవాడు తెలుసుకున్నాడా అనే ఆలోచనే రాదు. కాని వినేవాడి నుండి సమాధానం రాబట్టడంలోనే పొడుపుకథలో చమత్కారం ఉంది. స్ఫూర్తి ఉంది. కథ కాని కథ పొడుపుకథ. ప్రాచీన కాలం నుంచి పొడుపు కథలు ప్రచారంలో ఉన్నవి. క్రీస్తుకు పూర్వం నాటి వేదాలలో వీటి ప్రసక్తి ఉంది. రుగ్వేదంలోని –

"ద్వాసుపర్ణా సయుజా రఖాయా సమానం
వృక్షం పరిష స్వజాతే యోరన్య ః
పిప్పలం స్వాద్యత్తి అన్యోఖ్యవశ్నన్నభి బాక రేతి"

అన్న పొడుపు కథ బాగా ప్రచారంలో ఉంది. ఇవిగాక పురాణాలలో, బౌద్ధ, జైన గ్రంథాలలో పొడుపు కథలు ఎన్నో ఉన్నాయి. ఇక పాణిని, అష్టాధ్యాయి, తెలుగు భారతం, ప్రబంధాలు, కావ్యాలు చాటువులలో గల పొడుపు కథలు అసంఖ్యాకం. కథా సరిత్సాగరం, బేతాళ పంచవింశతి – ఇత్యాది గ్రంథాలలో పొడుపు కథారూపంలో ఉండే పొడుపు కథలు చాలా కనిపిస్తాయి. వీటిని నమస్యాత్మక కథలు అంటారు. బైబుల్ పవిత్ర గ్రంథంలో ఆధ్యాత్మిక చింతనలో మిళితమైన కొన్ని కథలు కనిపిస్తాయి. ఇక జానపద సాహిత్యంలో ఇవి అసంఖ్యాకంగా కనిపిస్తాయి. పొడుపు కథలు దాదాపు ప్రతి భాషలో ఉన్నాయి. వీటిని ఆయా భాషలలో ఈ దిగువ పేర్లతో పిలుస్తారు.

| | |
|---|---|
| ప్రాకృతం | పహేళీ, హిమాలయా |
| హిందీ | వహెలీ, భుల్ భులైయా |
| సంస్కృతం | బ్రహ్మోదయం, ప్రశ్న లేక ప్రత్యుత్తర కూట ప్రహేలిక, వివాద, సమస్యా గూఢ హృదయాలికా, ఇత్యాది. |

| | |
|---|---|
| తమిళం | విడకటై, వుడుర్ |
| మళయాళం | విడకద, కటకద. |
| కన్నడం | ఒగటు లేక వగటు, ఒంటు, ఒడకతె, బిడ్డకతె, ఒగణు. |
| బెంగాలీ | ప్రహెలీ, దంథా, పెయ్. |
| మరాఠీ | ఉఖాణా, ఆహణా, ఉమణా, కులం గాదె కోడె, బయాణా. |
| గుజరాతీ | ఉఖాణో. |
| పంజాబీ | పహెదీ, భుజాతౌ |
| బీహారీ | చిహా, పహెలీ. |
| ఆంగ్లం | రిడిల్ (riddle). |

భోజుడు, చ్యుతాక్షర, దత్తాక్షర, ముష్టిక, బిందుమతి, అర్థవతి అనే ఆరు రకాల ప్రహేళకలను గురించి ముచ్చటించారు. తెలుగులో ప్రధానంగా పొడుపు కథలను, కొన్ని ప్రాంతాలలో విచ్చు కథలనీ, విప్పు కథలనీ విడుపు కథలనీ, రాయలసీమలో మారు కతలనీ, కరీంనగర్ ప్రాంతంలో శాస్త్రం అనీ అనేక రీతుల వాడుకలో ఉన్నాయి. పొడుపు కథలకు సంబంధించిన అర్థాలను డాక్టరు యశోదారెడ్డిగారు ఇలా వివరించారు.

| | |
|---|---|
| 1 పొడుపు కథలు | 1 ఎదలోతులను తాకి మేల్కొలిపే ప్రశ్న.<br>2 జ్ఞానోదయాన్ని కలిగించేది.<br>3 నీలో ఉన్న చీకటిని తొలిగించి ప్రకాశాన్ని, ఉత్తేజాన్ని కలిగించేది. |
| 2 విచ్చు కథ | నిగూఢార్థాన్ని ప్రకటించేది. మనో వికాసాన్ని కలిగించేది. చిక్కులువిడదీశేది. |
| 3 తట్టు | తాకుట, స్పర్శించుట, మారు తట్టు అంటె మారు ప్రశ్న. అవతలి జట్టువారు తిరిగి వేసే ప్రశ్న – |

## పొడుపు కథల స్వరూపం

పొడుపు కథల స్వరూప స్వభావాలను గురించే రోగర్ డి అబ్రహామ్ "సమాధానం తెలియని వారిని సందిగ్ధ పరిస్థితిలో ఉంచే నిమిత్తం లేదా ప్రశ్నించే నిమిత్తం వేసే వినోద ప్రశ్నలే పొడుపు కథలు" అన్నారు. సంస్కృతంలో "వ్యక్త కృత్యక మీప్యర్థం స్వరూపార్ధస్యయ గోపనాత్ ! యత్ర బాహ్యాభ్యం తరావర్దే కద్య తేసా ప్రవేశికా" అనగా భావగూఢత కలదానిని పొడుపు కథలు అన్నారు.

తెలుగు దేశంలో జానపద సాహిత్యానికి జీవం పోసిన నేదునూరి గంగాధరం గారు "పొడుపు కథలు పిల్లలకు జ్ఞాపకశక్తిని, లోకజ్ఞతను కలిగిస్తాయి. పసివారల మనసులకు ఆలోచనలు కలిగించు, ప్రశ్నలు వేయించు, అబ్బురపాటు కలిగిస్తూ అంతలోనే ఆ ప్రశ్నలకు జవాబులు చెప్పాలనే ఉత్సాహాన్ని రేకెత్తిస్తూ, పొడుచుట – విప్పుటలలో ఆనందం వెల్లి విరియించేవి పొడుపు కథలు అని అంటారు. మొత్తం మీద పొడుపు కథలు చెప్పేవారికీ, వినేవారికీ ఆనందదాయకంగా ఉంటూ, పరిష్కార మార్గాలను చూపుతూ పద గూఢత, భావగూఢత, అర్థగూఢత, వస్తుగూఢతలను విప్పుతూ ఆలోచనాత్మకాలు, ఆనంద సంధాయకాలు అవుతాయి. ప్రధానంగా పొడుపు కథలు ఉపమానోపమేయ సమ్మేళనాలు, అర్థ గోపనం సంకేతం ప్రధానంగా ఉంటాయి. మన అలంకార శాస్త్రాలలో పొడుపు కథలకు నిర్వచనం చెప్పారే తప్ప వాటి లక్షణాలను స్పష్టంగా చెప్పలేదు. ఐతే జి. శంకరరావుగారు "సంక్షిప్తత, నిగూఢత్వం, అపార్ధ కల్పన, వినోదాత్మకమైన క్రీడారూపం, రేఖా మాత్రమైన భావస్ఫురణ, రసస్ఫూర్తి, సమస్యగా భావించి పరిష్కారం కోరుట" అని ఏడు లక్షణాలను పేర్కొన్నారు. వీటిలో కొన్ని లక్షణాలు మాత్రమే ఉంటే వాటిని పూర్తిగా పొడుపు కథలు అనలేము. వాటిని పొడుపు కథల ఛాయలున్నవాటిగా మాత్రమే చెప్పాలి. పైన వివరించిన లక్షణాలకంటె డాక్టర్ జి.ఎన్. మోహన్ గారు మరింత సమగ్రంగా లక్షణాలను నిరూపించారు. నిగూఢత్వం, వినోదాత్మకమైన క్రీడారూపం, ఉత్సాహంతో ముంచెత్తుట, విప్పెడు శక్తికి స్ఫోరక మగుట, ఆలోచన రేకెత్తించుట, అస్పష్టత, సవాలు చేసెడి గుణం, జానపద సాహితీ సంబంధమైన ఫంక్ అండ్ వాఘ్నల్స్ నిఘంటువులో పొడుపు

కథలు భాషాసంబంధంగా ఈ తీరుగా వర్గీకరింపబడినవి. సాహిత్య సంబంధమైనవి, భాషా సంబంధమైనవి, వైజ్ఞానిక సంబంధమైనవి, క్రియా సంబంధమైనవి.

ఆర్చర్ టైలర్ అనే మరో పాశ్చాత్యుడు పొడుపు కథలను ఐదు వర్గాలుగా చేశారు. మనుష్యులు, జంతువులు అని గుర్తింపరాని జీవాలతో పోలిక, జంతువులతో పోలిక, మనుష్యులతో పోలిక, వృక్షాలతో పోలిక, వస్తువులతో పోలికగలవి. పోలికలు లేని పొడుపు కథలకు ఈ విభజన వర్తించదు. కనుక ఇది ప్రచారంలోకి రాదు. తెలుగులోని పొడుపుకథల సంఖ్య అపారం. వీనిని ఈ దిగువ రీతిలో విభజిస్తే చాలా వరకు అనుకూలంగా ఉంటుంది.

## పొడుపు కథల విభజన

వాస్తవానికి పొడుపు కథలు అల్పాక్షరాలతో అనల్పార్థ రచనలు. హెచ్చుగా ఇందు హాస్యరచనలున్నాయి. "Riddles are probably the oldest extent forms of humour" అని బ్రిటానికా చెప్పడంలో వీటి ప్రాచీనత దేశ దేశాల వ్యాప్తి వ్యక్తమౌతుంది. ఇవి హరివిల్లులాగ వింతహొయలు ఒలకపోస్తాయి.

### 1 సాధారణాలు

అంబులో పుట్టింది, జంబులో పెరిగింది
అరచేతి కొచ్చింది అంతరించి పోయింది (పేను)

ఆ రాజు కూతురు అధిక చక్కనిదట
గోరంత కొప్పుబెట్టి గొలుసులు దిగవేసింది (వరివెన్ను)

### 2 వృత్తులు

చలిలేక నిప్పులో కాలేవాడు, తాపంలేక చెరువులో నానేవాడు
బతికుండి గోతిలో కూర్చునేవాడు (కంసాలి, చాకలి, సాలె)

ఇంటికి వెనుక కుప్ప వేసి కుప్పకు నిప్పుపెట్టి
కుప్ప కాలిపోతే అప్పు తీరిపోయె దాని పేరే.... (కుమ్మరావం)

**3 ప్రకృతి**

అంతులేని కొమ్మకు అరవై కొమ్మలు

కొమ్మ కొమ్మకు కోటి పువ్వులు

అన్ని పువ్వుల్లో రెండే కాయలు (ఆకాశం, చుక్కలు, సూర్యచంద్రులు)

నల్లచీర చిన్నది, నాజూకు ఉన్నది

ముగ్గుపెట్టుతున్నది, ముద్దులాడుతున్నది (ఆకాశం)

**4 చిక్కు ప్రశ్నలు**

పిల్లికి ముందు రెండు పిల్లులు, పిల్లికి వెనుక రెండు పిల్లులు

పిల్లికి పిల్లికి మధ్య ఒక పిల్లి మొత్తం పిల్లులెన్ని (తొమ్మిది)

టెన్ కాయలో వన్ కాయపోతే ఎంత ? (తొమ్మిది)

**5 శాస్త్ర విషయాలు**

మనుజుడేమిగాదు మాటలాడగ నేర్చు, కథలు

పెక్కు జెప్పు. కాదు జేజి మామయ్య (రేడియో)

రా రండని పిలిచేది పో పొండని తరిమేది (సైరన్)

**6 దాగిన పదాలు**

అంతా బేలుకోసం, ఎదురుచూస్తున్నారు (తాబేలు)

ఆ వుత్తరం నీకా నాకా (ఆవు)

**7 కాని పదాలు**

కారు కాని కారు (షికారు)

పతి కాని పతి (భూపతి)

యంత్రం గాని యంత్రం (సాయంత్రం)

**8 అర్థంలేని పదాలు**

ఉరవ పట్నం (ఉటంగీ)

రాణీ పట్నం (రటంగీ)

పెనుగొండ (పెటంగీ)

నాలుగు కాళ్ల (నటంగీ)

**9 శబ్ద చిత్రాలు**

పామేల దుముకు (కప్పకై)

గుడినేల కురియు (కప్పుకై)

కొంగేల పొంచు (చేపకై)

వంకర టింకర సొ (శొంఠి)

వాని తమ్ముడు అ (అల్లం)

నల్లని మిల్లా మి (మిరియాలు)

నాలు కాళ్ళు మె మె (మెంతులు)

నాకేమిస్తావు తే (తేనె)

**10 గొలుసు కథలు**

విసనగౌరి పట్నాన వీధెంత సక్కన (చాలు)

వీధిలో వుండే పాపెంత నక్కన (ఆముదపు చెక్క)

పాప తొడిగిన పావడెంత సక్కన (కాయ)

**11 తాత్వికమైనవి**

ఉదయం నాలుగు కాళ్ళతో నడిచేది (పసితనం)

మధ్యాహ్నం రెండు కాళ్ళతో నడిచేది (మధ్యవయసు)

సాయంత్రం మూడు కాళ్ళతో నడిచేది (ముసలి వయసు)

**12 వింత ప్రశ్నలు**

పిఠాపురం చిన్నవాడా, పిట్టల వేటగాడా
బతికిన పిట్టను కొట్టవద్దు
చచ్చిన పిట్టను తేనూ వద్దు
కూరలేకుండా రానూ వద్దు (కోడిగుడ్డు)

**13 ఆలోచన రేకెత్తించేది**

కొండనుండు, పెండెనుండు,
రాజుగారి శిరసునుండు, రంభ ముక్కునుండు
(పులి, పాము, కిరీటం, సత్తు)

**14 వ్యతిరేకార్థకాలతో**

తలనుంచి పొగలు చిమ్ముచుండు భూతము గాదు
కను లెఱ్రగా నుండు రాకాసి కాదు
పాకి పోవుచుండు పాము కాదు (రైలు)

**15 ప్రశ్నలోనే సమాధానం**

వంగ 'తోట' నుండు
వరి 'మళ్ల' నుండు
తలుపు 'మూల' నుండు
తల 'మీద' నుండు

**16 హిందీ తెలుగు మిశ్రమాలు**

ఎక్ దో కొట్టండీ, తీన్ చార్ రాణీ
వన్ మే భీ హై చంపారాణి (దానిమ్మ పండు)

**17 యక్ష ప్రశ్నలు**

భూమి కంటె బరువైనది ఏది (తల్లి)
ఆకాశం కంటె పొడవైనది ఏది (తండ్రి)
గాలికంటె వేగం కలది (మనసు)

### 18 పద్య రూపంలో

కములు మూడు గలవు కాడు త్రినేత్రుండు
పక్షిగాదు చెట్టుపైన నుండు
జలము దాల్చి యుండు నీలమేఘుండు గాడు
దీని భావమేమి తిరుమలేశ (టెంకాయ)

ఈ పద్యాన్ని పోలింది సంస్కృతంలో శ్లోకం కూడ ఉంది.

వృక్షాగ్రవానసే నచ పక్షిరాజః
చర్మాంగధారీ నచ సోమయాజీ
త్రినేత్రధారీ నచ శూలపాణిః
జలంచ బిభ్రన్న ఘటోన మేఘః

### 19 సినిమాల్లో

ఒంటి కాలిపై నుండే, హఠయోగ ముద్రలో నుండే
గుట్టుగ పని సాధించినది వివరిస్తావా ? చిన్నదానా ! (కొంగ)

ఇలాగ తరచినకొద్దీ యివి పెరుగుతూ ఉంటాయి. ప్రాంతాలను బట్టి మారుతూ ఉంటాయి.

## ఇతర భాషల్లో పొడుపు కథలు

తమిళంలో ఇంటికీ, ఇంట్లోని వస్తువులకూ సంబంధించిన కథలు చాల కనిపిస్తాయి. ఇవి చాల వరకు స్త్రీలకు, పిల్లలకు సంబంధించినవి.

వింత చెరువులో అందాల చిలక
తోకతో నీరు తాగే మొలక (దీపం)

తడుస్తుంది వానలో ఆరుతుందీ ఎండలో
ఒళ్ళు విరుస్తుంది బయట, ముడుచుకుంటుంది లోగిట (గొడుగు)

చెక్కని స్తంభం చేతికందదూ
చెయ్యని కుండ పొయ్యని నీళ్ళు
వెయ్యని సున్నం తియ్యంగా (కొబ్బరి)

ఇలాంటివి **కన్నడం**లో ఇలా ఉంటుంది.

ఆగస మాడిగ మడియల్లకు చాలమాదిత మడికెల్ల
సూర్యన కణ్ణిగే హోళపిల్ల (కొబ్బరి)

**హిందీ**లో ఇలా ఉంటాయి

హల్ హోల్ తథా, దహి జమ్ తథా
దిల్ తరజ్ తాథాహాత్, నహీ పమాబ్ తథా, క్యాహై (నారియల్)

తూచుల్ హై ఆయా ! క్యాహై (దర్వాజా)

ఇలా ఎన్నయినా చెప్పవచ్చు. వాచ్యం ఉపమానంగా, సూచ్యం ఉపమేయంగా ఉంటుంది. అల్పాక్షరాలతో అనల్పార్థ భావం, శక్తి కలిగి ఉంటుంది.

## పొడుపు కథల్లో కథలు

జానపదలు జీర్ణించుకున్న కథలను పొడుపు కథలుగా ఎంచి చెప్పుకోవడం వారికి సరదా. మూడింట ముగిస్తేనే కథ (కట్టె-కొట్టె-తెచ్చె) అనేది మనందరకు తెలిసిన రామాయణం కథే.

చక్రవర్తులలో అర్ధ వజ్ర శరీరం
కలిగి స్త్రీ కాళ్ళు పట్టిన వాడెవరు -

అనే కథ మహాభారతంలో దుర్యోధనుని పాత్ర వెనుక గల కథ వివరిస్తుంది. అలాగే -

తెల్లవాళ్ళను తరిమాడు
నల్లవాళ్ళకు రాజ్యం
అంటగట్టాడో తాత -

అనే పొడుపు కథ మహాత్మా గాంధీజీ నడిపిన భారత స్వాతంత్ర్య సమరం గురించి చెప్పిందే అని అందరకు తెలుసు.

కతలన్ని వెతలాయె
కాపురాలు రెండాయె
అతడు సచ్చి ఆర్నెల్లాయె
అతడేసిన కుందేలు ఇయాల్ల
మాపటి కూరనేయ
సచ్చిన మగడు సండ్లమీద
మనున్న మగడు మంచంమీద

అనేది తెలంగాణా ప్రాంతంలో ప్రాచుర్యం పొందిన కథ. దీనికి డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డిగారు యిలా వివరించి చెప్పారు.

ఇరుగు పొరుగున్న ఉన్న ఓ అబ్బాయి అమ్మాయి ప్రేమించుకున్నారు. పెళ్ళి చేసుకుందామనుకున్నారు. కాని ప్రేమ కథ బెడిసికొట్టింది. వారి ప్రేమ కాపురం చెడిపోయింది. వారిరువురి తల్లిదండ్రులకు ప్రేమపెళ్ళి యిష్టంలేదు. సరసాలు విరసాలయ్యాయి. వియ్యాలు పొందాల్సినవారు కయ్యాలకు కాలు దువ్వుకున్నారు. అమ్మాయి మెడలు విరిచి పొరుగూరు కుర్రాడి కంటకట్టేశారు. ఇంకేం ఆమె ప్రియుడు ఈ ఎడబాటు కోర్వలేక ఊరిప్రక్క గుట్టక్రింద చెట్టుకురి పెట్టుకున్నాడు. ఆ యువతి అతని మీద ప్రేమ చంపుకోలేక ఎవరికి తెలియకుండా తన ప్రేమ సంకేతమైన ఆ గుట్టక్రింద చెట్టు దగ్గరికి రోజూ నీళ్ళుపోసి వచ్చేది. అలా ఆర్నెల్లు గడిచిపోయాయి. శవం అస్థిపంజరమైంది. ఉరితాడు చిలికిపోయింది. తెగింది. అస్థిపంజరం కుప్ప కూలిపోయింది. ఆ అస్థిపంజరం క్రింద అన్నాళ్ళుగా నీళ్ళు పోస్తుండటం వల్ల పచ్చగడ్డి దుబ్బులుగా ఎదిగింది. అందులో ఒక కుందేలు కాపురం పెట్టింది. ఆ అస్థిపంజరం మీద పడటంతో కుందేలు చచ్చింది. ఆ రోజు అక్కడికి వచ్చిన ఆ యువతి చూసింది. కుందేటి నింటికి తెచ్చి కూరచేసింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Podupu+Kathalu**

* * *